మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ పరామర్శ

నర్సమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్

చివ్వెంల, సెప్టెంబర్ 17 : మండలంలోని వట్టి ఖమ్మంపహాడ్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మట్టిపల్లి నర్సమ్మ (65) సోమవారం అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మంగళవారం మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు రౌతు నర్సింహారావు, నెమ్మాది భిక్షం, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, నిమ్మల శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు.

ఎండిన పంట ల పరిశీలన

ఎండిపోయిన వరి పంట పొలాలను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మోతె, సెప్టెంబర్ 17: మండలంలో విద్యుత్ సరఫరా లేక ఎండిపోయిన కూడలి, రవికుంట తండా, తుమ్మగూడెం, నర్సింహాపురం ఊర్లుగొండ గ్రామాల పంట పొలాలు, పాలేరు వాగు ఉధృతికి కొట్టుకుపోయిన రంగాపురం తండా, సర్వారం, నేరేడవాయి, గోప తండా, గొల్లగూడెం వరి పొలాలను బీఆర్ఎస్ మండలాధ్యక్షుడుశీలం సైదులు యాదవ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద ఉధృతికి కొట్టుకుపోయి మిగిలిన పంట పొలాలకు నేటి వరకు విద్యుత్ సరఫరా లేదన్నారు. నోటి దగ్గరకొచ్చిన వరి పంట ఎండి పోయాయని అన్నారు. రోజుకు కనీసం 3 గంటలు కూడా విద్యుత్ సరఫరా ఉండటం లేదన్నారు. సబ్‌స్టేషన్ లా బుక్‌లో మాత్రం 24 గంటలు కరెంటు ఇస్తున్నట్లు నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. రైతాంగానికి 24 గంటలు కరెంటు ఇవ్వని యెడల రైతులతో మోతె సబ్ స్టేషన్ల దగ్గర ధర్నా చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు దేవుల తుమ్మగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు కుక్క బిక్షం, నర్సింహాపురం గ్రామ కార్యదర్శి బొల్లం మల్లయ్య, పల్స మల్సూర్, యూత్ అధ్యక్షుడు గంగారబోయిన నరేశ్, మహేశ్, మల్లయ్య, ముంత నరేశ్, రావనబోయిన రమేశ్, వెంకటేశ్, రైతులు పాల్గొన్నారు.

గండిని త్వరగా పూడ్చాలి : ఎస్ఈ శివధరమ్ తేజ

నడిగూడెం, సెప్టెంబర్ 17 : సాగర్ ఎడమ కాల్వకు పడిన గండిని త్వరగా పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలని ఎస్ఈ శివధరమ్ తేజ అన్నారు. మండలంలోని కాగిత రామచంద్రాపురం వద్ద పడిన గండి వద్ద నిర్వహిస్తున్న పనులను మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. పనులు నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయన వెంట అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గండిని పరిశీలిస్తున్న శివధరమ్ తేజ

'పశువుల్లో కృత్రిమ గర్భ ధారణ సేవలను సద్వినియోగం చేసుకోవాలి'

తుంగతుర్తి, సెప్టెంబర్ 16 : కృత్రిమ గర్భ ధారణ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ డి.శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పశువైద్యశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి మాట్లాడారు. జాతీయ కృత్రిమ గర్భాధారణ కార్యక్రమం ద్వారా నేటి నుంచి జిల్లాలో 54వేల పశువులకు ఉచిత కృత్రిమ గర్భధారణ చేయనున్నట్లు తెలిపారు. దీని కోసం ప్రభుత్వం ప్రత్యేక యాప్ రూపొందించిందని ఆ యాప్‌లో ప్రతి గ్రామంలోని పశువుల వివరాలను పొందుపర్చునున్నట్లు తెలిపారు. కృత్రిమ గర్భధారణ కోసం ప్రభుత్వం రూ.55 లక్షలు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ రవిప్రసాద్, వెంకన్న, సిబ్బంది మహేందర్, బుచ్చిబాబు, గణేశ్, విజయ్, ఉపేందర్ పాల్గొన్నారు.

మహిళ ల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై కేసు

మేళ్లచెర్వు, సెప్టెంబర్17 : మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ పరమేశ్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఓ మహిళ తన భర్త, కోడలితో కలిసి మంగళవారం ఉదయం తన ఇంటి ముందు పనిచేస్తుండగా ఎదురు ఇంట్లో ఉంటున్న సురేశ్ అనే వ్యక్తి ఫొటోలు తీశాడు. తమ ఫొటోలు ఎందుకు తీస్తున్నారని అడిగినందుకు అసభ్యంగా మాట్లాడడమే కాక తల్లిదండ్రులతో కలిసి సురేశ్ తమపై దాడికి పాల్పడ్డాడని ఇచ్చిన ఫిర్యాదు చేశారు. దాంతో ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పెరియర్ రామస్వామి నాయకర్ జయంతి

నేరేడుచర్ల, సెప్టెంబర్ 17: అణిచివేత అనేది ఏ స్థాయిలో ఉన్నా అది నా శత్రువు అని నినాదించిన పెరియర్ రామస్వామి నాయకర్ జయంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక టెస్లా స్కూల్ ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ దాసరి సతీశ్‌కుమార్, తక్కెళ్ల నాగార్జున, కర్రి సతీశ్ రెడ్డి, చిలకరాజు శ్రీను, కత్తి అనిల్‌కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపులే: 9182777638

తెలంగాణకు బీఆర్ఎస్సే శ్రీరామరక్ష

● బీఆర్ఎస్ తిరుమలగిరి మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి ● సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటుపై నిరసన ● తెలంగాణ తల్లి ఫ్లెక్సీ, విగ్రహాలకు క్షీరాభిషేకం

తిరుమలగిరి, సెప్టెంబర్ 17 : తెలంగాణకు బీఆర్ఎస్సే శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాల్సిన స్థానంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడాన్ని నిరసిస్తూ మంగళవారం జిల్లా వ్యాప్తంగా నిరసన తెలిపారు. తిరుమలగిరి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సతీష్, మోడెపు సురేందర్,మూల వెంకట్‌రెడ్డి, బర్ల వెంకన్న, ఎర్ర శ్రీను, కందుకూరి బాబు, దయా యాదవ్, వీరేశ్, ఎర్ర సుధాకర్, సురేశ్, మల్లేశ్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, నాయకులు

నూతనకల్ : తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అర్వపల్లి : మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తాటికొండ సీతయ్య, ఎస్‌కే రజాక్, మున్న మల్లయ్య ఆధ్వర్యంలో ఆయా మండలకేంద్రాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకం చేసి నిరసన తెలిపారు. తుంగతుర్తి కార్యక్రమంలో గుండగాని రామారావు, సంతు, కిరణ్, వెంకన్న ,లింగస్వామి, సైదులు పాల్గొన్నారు.

తుంగతుర్తి /మద్దిరాల/ నూతనకల్ : బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తాటికొండ సీతయ్య, ఎస్‌కే రజాక్, మున్న మల్లయ్య ఆధ్వర్యంలో ఆయా మండలకేంద్రాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకం చేసి నిరసన తెలిపారు. తుంగతుర్తి కార్యక్రమంలో గుండగాని రాములు గౌడ్, దాసు,మట్టిపల్లి వెంకట్, మల్లేపాక వెంకన్న ,రాములు ,మోహన్‌లాల్ , బీరోజీ, గడ్డం సోమేశ్, మద్దిరాలలో మాజీ వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, జిల్లా నాయకులు మల్లు కపోతంరెడ్డి, కుందూరి విష్ణువర్ధన్‌రెడ్డి, వండానపు మధుసూదన్, శిరంశెట్టి వెంకన్న, సూరారపు రాజు, శ్రవణ్‌కుమార్, ఫరీద్ నూతనకల్‌లో కార్యదర్శి బత్తుల సాయి గౌడ్ ,మాజీ సర్పంచ్‌లు సూడి లింగారెడ్డి, కొచ్చెర్ల బాబు, నాయకులు గాడుదుల లింగరాజు ,మొగుళ్ల వెంకన్న, ఉప్పుల వీరుయాదవ్ పాల్గొన్నారు.

అర్వపల్లి : తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న మండలాధ్యక్షుడు సోమేశ్‌గౌడ్

తుంగతుర్తి: తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నాయకులు

బీఆర్ఎస్ నాయకుల నిరసన

కోదాడ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజా కంటక పాలన కొనసాగిస్తుందని బీఆర్ఎస్ పట్టణాధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కే నయీం, గట్ల కోటేశ్వరరావు విమర్శించారు. సచివాలయం ఎదుట మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి నిరసిస్తూ కోదాడలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. నాయకులు, మామిడి రామారావు, పిట్టల భాగ్యమ్మ, ఇమ్రాన్ ఖాన్, కర్ల సుందర్‌బాబు, చింతల నాగేశ్వరరావు, అబూబకర్ ఆరీఫ్, చలిగంటి వెంకట్, దీకొండ కృష్ణ, లలిత, బచ్చలకూర నాగరాజు, సీమా శ్రీనివాస్, కె. నరసయ్య, మాదాల ఉపేందర్ పాల్గొన్నారు.

నేడు చంద్రగ్రహణం లేదు

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 17: నేడు (బధవారం) చంద్రగ్రహణం ఉన్నట్లుగా కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు తెలిపారు. అమెరికా, ఇతర దేశాల్లో మాత్రమే ఈ గ్రహణం కనపడుతుందని దేశంలో ఈ గ్రహణం కనిపించదని పేర్కొన్నారు.

ఎర్రవరం పీఏసీఎస్ కార్యదర్శి తొలగింపు

కోదాడ రూరల్, సెప్టెంబర్ 17 : మండలంలోని ఎర్రవరం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో సభ్యుల రుణ వివరాలను రుణ మాఫీ తేదీ 9-12-2023 నాటికి సక్రమంగా నమోదు చేయక పోవడంతో సుమారు 66 మంది రైతులు రుణమాఫీ పొందలేక పోయారు. ఈ విషయమై కార్యదర్శి హుసేన్, కంప్యూటర్ ఆపరేటర్ వెంకటేశ్వర్లకు నెల రోజుల క్రితం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. నేటి వరకు సంజాయిషీ ఇవ్వకపోవడంతో పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో డీసీఓ ఆదేశాల మేరకు ఏకగ్రీవ తీర్మానంతో కార్యదర్శిని, ఆపరేటర్‌ను తొలగించారు. సీనియర్ క్లర్క్ మౌలాలికి తాత్కాలిక కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించినట్లు చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న 10 గోవుల పట్టివేత

హుజూర్‌నగర్, సెప్టెంబర్17 : హుజూర్‌నగర్ పట్టణం నుంచి టాటా ఏసీ వాహనంలో మంగళవారం అక్రమంగా తరలిస్తున్న 10 గోవులను పట్టికున్నట్లు పోలీసులు తెలిపారు. కోదాడకు చెందిన షేక్ అరిఫ్, పఠాన్ సోహెల్ పైన కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ముత్తయ్య తెలిపారు.

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

● అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాల ఆవిష్కరణ
● పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

సూర్యాపేట, సెప్టెంబర్ 17 : ప్రజాపాలన దినోత్సవానికి నియోజక వర్గం వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జడ్పీ కార్యాలయంలో జిల్లా ప్రత్యేకాధికారి కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవర్, ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ జాతీయ జెండాను ఆవిష్కరించగా ఆర్డీఓ కార్యాలయంలో వేణుమాదవ్‌రావు, పబ్లిక్ క్లబ్‌లో కార్యదర్శి వేణారెడ్డి, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. సూర్యాపేటలో తాసీల్దార్ శ్యాం సుందర్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీఓ లక్ష్మి , చివ్వెంల తాసీల్దార్ కృష్ణయ్య, ఎంపీపీడీఓ సంతోష్‌కుమార్ జెండాలను ఆవిష్కరించారు. వివిధ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలో ప్రజాపాలన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

● తిరుమలగిరి : నియోజక వర్గం వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, ఎంపీడీఓ లాజర్, తాసీల్దార్ జాన్ మహ్మద్, ఏఓ నాగేశ్వరరావు, జాతీయ జెండాను ఆవిష్కరించారు.

● అర్వపల్లి : మండలంలో తాసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ పవన్ కుమార్, ఏఓ గణేశ్ , పోలీస్‌స్టేషన్‌లో సీఐ రఘువీర్‌రెడ్డి కార్యాలయాల్లో జెండాను ఎగురవేశారు.

● తుంగతుర్తి : మండలంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా తహశీల్దారు దయానందం, సీఐ శ్రీను నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

● మద్దిరాల : మండల కేంద్రంలో తాసీల్దార్ అమీన్ సింగ్, ప్రత్యేకాధికారి నాగయ్య, ఎస్ఐ వీరన్న జెండాను ఆవిష్కరించారు.

● మోతె : మండల తాసీల్దార్ సంఘమిత్ర, మండల ప్రత్యేకాధికారి సీతారాం నాయక్, వైద్యాధికారి డాక్టర్ నాగరాజు, ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి వారి వారి కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

● చిలుకూరు : మండలంలో తాసీల్దార్ ధ్రువకుమార్, ఎంపీడీఓ గిరిబాబు, డిప్యూటీ తాసీల్దార్ కరుణశ్రీ ఆయా కార్యాలయాల్లో జెండాలను ఆవిష్కరించారు.

● నేరేడుచర్ల : హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీల్లో ప్రజా పాలన దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. హుజూర్‌నగర్‌లో ఆర్డీఓ శ్రీనివాస్, తాసీల్దార్ నాగేందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చన, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసులు, నేరేడుచర్లలో తాసీల్దార్ సురగి సైదులు, మండల ప్రత్యేకాధికారి రాజేశ్, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి, ఎస్ఐ రవీందర్, ఏఓ జావిద్, మఠంపల్లిలో తాసీల్దార్ మంగారథోడ్, చింతలపాలెంలో డీటీ సుధా, ఎంపీడీఓ భూపాల్ రెడ్డి, పాలకవీడులో తాసీల్దార్ కమలాకర్, ఎంపీడీఓ లక్ష్మి, మేళ్లచెరువు తాసీల్దార్ జ్యోతి, ప్రత్యేకాధికారి పద్మ, గరిడేపల్లిలో తాసీల్దార్ బండ కవిత, ప్రత్యేకాధికారి శ్యాంమ్ సుందర్ ప్రసాద్, ఎంఈఓ చత్రునాయక్‌లు వారి వారి కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

● కోదాడ : నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు మండలాలతో పాటు కోదాడ పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. కోదాడ మార్కెట్ కమిటీ కార్యాలయంలో సెక్రటరీ బీవీ రాహుల్, మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రమీల, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, ఆర్డీఓ సూర్యనారాయణ, తాసీల్దార్ వాజీద్ అలీ 30పడకల దవాఖానాలో సూపరింటెండెంట్ డాక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ విలీన ప్రాధాన్యతను గుర్తుచేసుకున్నారు.

● కోదాడటౌన్ :విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్యజాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపాన తెలంగాణ గీతంను ఆలపించారు. కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

● కోదాడ రూరల్ : మండల పరిధి పంచాయితీ, పీఏసీఎస్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సూర్యాపేట జడ్పీ, ఎస్పీ కార్యాలయాల్లో జాతీయ జెండాలకు వందనం చేస్తున్న కలెక్టర్ తేజస్‌నంద లాల్ పవార్, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ , అధికారులు

నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, సిబ్బంది

హుజూర్‌నగర్: మున్సిపల్ కార్యాలయంలో..

కోదాడ మున్సిపాలిటీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి అభివాదం చేస్తున్న చైర్‌పర్సన్ ప్రమీల, కౌన్సిలర్లు

సర్వేజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్ పంపిణీ

నడిగూడెం, సెప్టెంబర్ 17: మండలంలోని రత్నవరం, రామాపురం గ్రామాల్లోని పాఠశాలలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను సర్వేజన ఫౌండేషన్ సభ్యులు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో చైర్మన్ బండారు కవితా అమరేందర్‌రెడ్డి, దున్న సతీశ్, బండారు శోభారాణి, తోకల మల్సూర్, మేకల నాగరాజు, బండారు వీరబాబు, ఉపేంద్రకుమారి, సాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న సర్వేజన ఫౌండేషన్ సభ్యులు

'గౌడ్‌ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి'

హుజూర్‌నగర్, సెప్టెంబర్17 : గౌడుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని గౌడ సొసైటీ పట్టణాధ్యక్షుడు వల్లపుదాసు కృష్ణ అన్నారు. స్థానిక కాటమయ్య గుడివద్ద మంగళవారం గౌడ కులస్తులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కాటమయ్య రక్షణ కవచం పథకం సేఫ్టీ కిట్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించి గీత కార్మికులకు అందరికీ సర్టిఫికెట్లు ,రక్షణ కవచం సేఫ్టీ కిట్స్ అందజే యనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గౌడ నాయకులు నాగన్నగౌడ్, దొంతగాని శ్రీనివాస్, చిరంజీవి, సాయిరాం, గురవయ్య ,వెంకటేశ్, సత్యనారాయణ, శ్రీను, సైదులు పాల్గొన్నారు

● గరిడేపల్లి : కాటమయ్య రక్షణ కవచం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ జడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో కాటమయ్య రక్షణ కవచం పథకం ద్వారా మోకు, మోస్తాదు తాటిచెట్టు ఎలా ఎక్కాలి అనే అంశాపై మెలుకువలు ఎక్సైజ్ ఎస్ఐ గంధమల్ల వెన్నెల ఆధ్వర్యంలో గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకవీడు గౌడ సంఘం సభ్యులకు నిర్వహించిన శిక్షణ నిర్వహించారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన మెళకువలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గుండు రామాంజిగౌడ్, రాతికింది అంజయ్య, కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్, కానుగు హుస్సేన్‌గౌడ్, రావుల కోటయ్యగౌడ్, కాసాని సైదులుగౌడ్, రావులయ్య, అంజయ్యగౌడ్, బాబుగౌడ్ ఉన్నారు.

హుజూర్‌నగర్‌లో మాట్లాడుతున్న గౌడ సొసైటీ అధ్యక్షుడు కృష్ణ

ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి

తిరుమలగిరి, అర్వపల్లిలలో విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న విశ్వబ్రాహ్మణులు

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 17 : విశ్వకర్మ భగవాన్ జయంతిని మంగళవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. సూర్యాపేటలో పట్టణ ప్రధాన వీధుల్లో విశ్వకర్మ భగవాన్ విగ్రహాన్ని ఊరేగింపు నిర్వహించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో ప్రతిష్టించి ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం స్వామి వారి శోభాయాత్రను ఘనంగా నిర్వహించి నిమజ్జనం చేశారు కార్యక్రమంలో విశ్వకర్మ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఆకారపు పరిపూర్ణచారి, ప్రధాన కార్యదర్శి నారాయణ్ దాస్ నర్సింహచారి పాల్గొన్నారు.

● తిరుమలగిరి: మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం నిర్వహించారు. మండల విశ్వకర్మ నాయకులు పాల్గొన్నారు.

● అర్వపల్లి: మండలకేంద్రంలో యోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో మండల కమిటి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు పోలోజు మోహనాచారి, అనిల్, వెంకటే శ్వర్లు, నాగేంద్రాచారి, శ్రీధర్, మహేశ్, యాదగిరి, శేఖర్ ఉన్నారు.

● చిలుకూరు : చిలుకూరు గ్రామ పరిధిలో కవిత కళాశాల సమీపంలో గల వీర బ్రహ్మేంద్రస్వామి విగ్రహ ఆవరణంలో మంగళవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు, హోమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమమును నిర్వహించారు.
కార్యక్రమంలో ఆల య మఠాధిపతులు పమ్మి బ్రహ్మచారి, కల్లూరి పరిపూర్ణాచారి, భక్తులు పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన గణేశ్ శోభాయాత్ర

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 17 : జిల్లా కేంద్రంలో తొమ్మిదిరోజులు పూజలందుకున్న గణేశ్ విగ్రహాల నిమజ్జనం రెండో రోజు మంగళవారం కొనసాగింది. పలు చోట్ల గణేశ్ లడ్డూకు వేలం నిర్వహించగా పట్టణంలోని 9వ వార్డులో ముస్లిం నాయకుడు ఎండీ అబ్బాస్ రూ . 78,116లకు పాట పాడి లడ్డూ దక్కించుకున్నారు. కార్యక్రమంలో అనుములపురి నవీన్, మాజీ కౌన్సిలర్ అనుములపురి రామకృష్ణ, గుండగాని జాని, మహ్మద్ గౌస్ బాబా, తంతెనపల్లి మహేశ్, ఉదయ్ ఉన్నారు.

సూర్యాపేట 9వ వార్డులో గణేశ్ లడ్డూ దక్కించుకున్న ఎండీ అబ్బాస్

మేళ్లచెర్వు : మండల వ్యాప్తంగా పలు చోట్ల గణేశ్ నిమజ్జనం నిర్వహించారు. మేళతాళాలు, కోలాటాల నడుమ శోభాయాత్ర కొనసాగింది.

ఓటర్ జాబితాపై రేపు అఖిల పక్ష సమావేశం

నేరేడుచర్ల, సెప్టెంబర్ 17 : ఈనెల 19న నేరేడుచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఓటర్ జాబితాపై చర్చించడానికి అఖిల పక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సమయానికి హాజరై ఏదైనా సమస్య ఉ